

కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'చలో నీలకంఠాపురం' బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-మడకశిర

'కావాలి రఘువీరా-రావాలి రఘువీరా' నినాదంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కళ్యాణదుర్గం నుంచి నుంచి మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామానికి బైక్ ర్యాలీ చేపట్టారు. ఎపిసిసి రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో రఘువీరా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో రఘువీరా కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కోరారు. ర్యాలీ మడకశిర సరిహద్దు ప్రాంతానికి వచ్చిన వెంటనే పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నీలకంఠాపురంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ అధిష్టానం ఆదేశం మేరకు మనం నడవాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా విజయం సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు మంజునాథ్, నాగరాజు, గౌడప్ప, లోకేష్, గురుమూర్తి, అభిమానులు పాల్గొన్నారు.

వేలం వేయకుండానే స్థలాల కేటాయింపు

అధికారపార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గుతున్న అధికారులు

మున్సిపల్ ఆదాయానికి గండి

హిందూపురం పురపాలక సంఘ అధికారులు అధికార పార్టీనేతలకు జీ హుజూర్ అంటూ పురపాలక సంఘ ఆదాయానికి గండి కొడుతున్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు. ఫలితంగా మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదాయానికి గండిపడుతోంది. దీనికి ప్రత్యక్ష నిదర్శనం పరగి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కూరగాయాల టోకు మార్కెట్.

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో నూతనంగా నిర్మాణం చేసిన వాణిజ్య సముదాయ భవనం, కూరగాయాల మార్కెట్‌లో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో పరగి బస్టాండ్ ఆవరణంలో ఎటువంటి అనుమతులు లేకున్నా టోకు వ్యాపారులకు స్థలాన్ని కేటాయించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి నూతన మార్కెట్ నిర్మాణ సమయంలోనే టోకు వ్యాపారులకు స్థలాన్ని కేటాయించాల్సింది. అయితే ఆ సమయంలో మున్సిపల్ అధికారులు ఆలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో టోకు వ్యాపారులు పట్టణంలోని పశుసంవర్ధక శాఖ ఆధీనంలో ఉన్న రైతు బజారులో టోకు వ్యాపారం నిర్వహించుకునే వారు. అయితే వ్యాపారులు అందరు తమకు స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ అధికారులతో పాటు అధికార పార్టీ నాయకులను కోరారు. దీంతో మే నెలలో అప్పటి ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సూచనల మేరకు పట్టణంలోని టిఎస్ నెంబరు 68 పరిగి బస్టాండ్‌లో స్థలాన్ని 18 మందికి కేటాయిస్తు 2023 మే 31న జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. తీర్మానం నెంబరు 970 అనుసరించి కేటాయిస్తున్న స్థలాన్ని మూడు సంవత్సరాల కాల పరమితితో బహిరంగ వేలం పద్ధతిలో టోకు వ్యాపారులకు కేటాయించాలని ఆసమయంలో కౌన్సిల్ తీర్మానం చేశారు. అయితే అప్పుడు కౌన్సిల్ చేసిన తీర్మానానికి తిలోదకాలు ఇచ్చి టోకు వ్యాపారులు వారికి ఇష్టం వచ్చినట్లు స్థలాన్ని కేటాయించుకుని షెడ్ల నిర్మాణాలు చేసుకున్నారు. అయినప్పటికి మున్సిపల్ అధికారులు మాత్రం తమకు ఏమీ తెలయదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పురపాలక సంఘంలో అనుమతులు లేకుండా చిన్న గది నిర్మాణం చేసుకున్నా నోటీసులు ఇచ్చే మున్సిపల్ యంత్రాగం కోట్ల రూపాయలు విలువ చేసే పురపాలక స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలను చేసుకుని దర్జాగా వ్యాపారాలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవటం మాట అటుంచి కనీసం నోటీసులు సైతం ఇవ్వకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం టోకు మార్కెట్ షెడ్లు నిర్మాణం అనంతరం మార్కెట్‌ను ఇన్‌చార్జ్ దీపిక భర్త వేణురెడ్డి ప్రారంభించడంతెఓ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం.



హిందూపురం పురం టోకు మార్కెట్‌లో లావాదేవీలు జరుగుతున్న దృశ్యం

మున్సిపల్ అధికారులు పక్కగా నిబంధనలు పాటించి, కౌన్సిల్ ఆమోదం మేరకు స్థలాన్ని బహిరంగ వేలం పద్ధతిలో కేటాయింపులు జరిపి ఉంటే పురపాలక సంఘానికి లక్షల రూపాయల్లో ఆదాయం వచ్చేది. నిబందనలు విస్మరించడంతో పురపాలక సంఘం ఆదాయాన్ని కోల్పోయింది. ఇప్పటికైన దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి పురపాలక సంఘం ఆస్తులను పరిరక్షించడంతో పాటు బహిరంగ వేలం పద్ధతిలో స్థలాలను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్ బాబు

అంబేద్కర్ భవన్‌లో అదనపు సౌకర్యాల కల్పనకు కృషి

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో నిర్మించిన అంబేద్కర్ భవన్‌కు అవసరమైన అదనపు సౌకర్యాల కోసం కృషి చేస్తామని కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని సాంఘిక సంక్షేమ శాఖ నిధుల నుంచి రూ. 2కోట్లతో పూర్తి చేశారు. ఈ భవనాన్ని కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు సబ్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహశీల్దార్ స్వర్ణలత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పట్టణంలోని ప్రధాన రహదారిలో నిర్మించిన అంబేద్కర్ భవన్‌ను అందుబాటులోనికి తేవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించుకున్న ఈ భవనాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజలు ఈ భవనాన్ని తక్కువ ఖర్చుతో వివాహాది శుభకార్యాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. అంబేద్కర్ భవన్‌కు అవసరమైన మరిన్ని అదనపు సౌకర్యాలను కల్పిండానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ ప్రజలు చదువుకుంటే ఆ చదువు ద్వారా ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చునని, అంబేద్కర్ ఆశలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, ఎపిఎంఐపి పీడీ సుదర్శన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రాం, వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మ, కౌన్సిలర్ కె సతీష్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు జాంబవతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి -పెనుకొండ

జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా, మార్కెట్ చాంద్‌బాషాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ డీఎస్పీ హుస్సేన్‌పీరాకు ఫిర్యాదు చేశారు. శివరామకష్ణ మాట్లాడుతూ వారు కలెక్టర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేష్, ప్రధానకార్యదర్శి రవి కుమార్, బాబు, హనుమంతు, రామకృష్ణ, రామాంజనేయులు, నరసింహులు, ఆంద్రూస్ పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం అధికార పార్టీ నేతలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిక్కీ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ వెంకటరమణ కోలా ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సిఎం జగన్ పుట్టపర్తి పర్యటన సందర్భంలో కొందరు అధికార పార్టీ నాయకులకు విఐపి పాసులు ఇవ్వలేదనే ఆక్రోశంతో కలెక్టర్‌పై నిందలు వేయడం సహేతుకం కాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ సంఘాల నాయకులు, రెవెన్యూ అధికారులు వారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

సెల్‌టవర్ ఏర్పాటులో రాజకీయ జోక్యం

ప్రజాశక్తి-మడకశిర

పట్టణ సమీపంలోని చీపులేటి గ్రామంలో రైతు వెంకటరంగారెడ్డి పొలంలో ప్రైవేట్ వ్యక్తులు ఓ సెల్ టవర్ నిర్మిస్తున్నారు. అయితే మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల వత్తిళ్లతో ఆ స్థలంలో సెల్ టవర్ ఏర్పాటును అడ్డుకుంటున్నారని సదరు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించి ఇరువర్గాలతో సంప్రదించి న్యాయం చేస్తామ న్నారు. దీనిపై న్యాయవాది, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షలతో వేధిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, అందుకు అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు. ఈ విషయంలో తనకు న్యాయం జరగని పక్షంలో వైసిపి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని రైతు వెంకటరంగారెడ్డి తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ రవూఫ్ సంతాప సభ

పెనుకొండ : పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో శుక్రవారం జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యం లో సీనియర్ పాత్రికేయులు రవూఫ్ సంతాప సభను ఘనంగా నిర్వహించారు. సభకు టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సిపిఎం నాయకులు హరి, సిపిఐ నాయకులు శ్రీరాములు, బిజెపి నాయకులు రామకృష్ణ తదితరులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్థసారథి మాట్లాడుతూ రవూఫ్ కుటుంబ సభ్యులకు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రవూఫ్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శివప్రసాద్, రామకృష్ణ, శ్రీనివాసులు, ఎంఆర్‌పి ఎస్ రామాంజనేయులు, సమత, ఆదినారాయణరెడ్డి, పెద్దన్న, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలు ఇప్పించండి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బత్తలపల్లి

సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు, ఇళ్ల లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే శుక్రవారం మండల పరిధిలోని చీమలనాగేపల్లి గ్రామంలో వైసిపి నాయకుడు గవిరెడ్డి అరవిందరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామ సమీపంలో కొండగుట్టల్లో భూమిని చదును చేసుకున్నామని వాటికి పట్టాలు ఇప్పించాలని కోరగా భూ పంపిణీ కార్యక్రమంలో అర్హులందరికీ పంపిణీ చేస్తారని తెలిపారు. కొందరు ఇళ్లు మంజూరు చేయాలని కోరగా 2వ విడతలో మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఎం.చెర్లోపల్లి వెళ్లి వైసిపి నేత ప్రతాపరెడ్డి ఇంట్లో తేనీటి విందు స్వీకరించారు. బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు బందోబస్తును పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వెంట ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, నాయకులు రాంభూపాల్‌రెడ్డి, బగ్గిరి జయపరెడ్డి, బండి నాగభూషణ, బోయపాటి సూరి, నరేంద్రరెడ్డి, శ్రీరామరెడ్డి, సరసారెడ్డి, పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-బత్తలపల్లి

తనకల్లు నుంచి వచ్చి బత్తలపల్లిలో గుడిసెలు ఏర్పాటు చేసుకుని పలు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. దాదాపు 75 కుటుంబాలు నీటి సమస్య ఎదుర్కొంటుండుగా పరిటాల ట్రస్టు ఆధ్వర్యంలో పరిటాల శ్రీరామ్ ఆ కాలనీలో బోరు వేయించగా నీరు సమృద్ధిగా పడ్డాయి. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, నెట్టెం రమణ, జక్కంపూటి నాగభూషణ, సతీష్‌నాయుడు, చల్లా ఓబుళనాయుడు, సంగాల సూరి, సుబహాన్, టైలర్ రఫీ, సులేమాన్, మందల సదాశివ, హరి పాల్గొన్నారు.

కదిరిగేట్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి బాధితుల నిరసన

ధర్మవరం టౌన్ :స్థానిక కదిరిగేట్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు వల్ల నష్టపోతున్న తమకు ప్రస్తుతం ఉన్న స్థల విలువ ఆధారంగా నష్టపరిహారం ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ న్యాయం జరిగే వరకూ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలన్నారు. నోటీసులు ఇవ్వకుండా ఉన్నఫలంగా ఇళ్లను కూల్చివేయడం ఏంటని ప్రశ్నించారు. రీసర్వే చేయించి తగిన నష్టపరిహారం చెల్లించాలని, లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ రమేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫణికుమార్, పరిశే సుధాకర్, పురుషోత్తంగౌడ్, నాగూర్‌హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, కేశగాళ్ల శీన, గోసల శ్రీరాములు, పఠాన్‌ఖాన్, అత్తర రహీంబాషా తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేస్తున్న టిడిపి నాయకులు

వైసిపి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం

ప్రజాశక్తి-పెనుకొండ

ఎన్నికల్లో ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచులు ప్రస్తుతం గ్రామాల్లో ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయి పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆమె టిడిపి సర్పంచులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సర్పంచుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. టిడిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఎంపిటిసిల గౌరవవేతనం రూ.15 వేలకు, ఎంపిపి, జడ్‌పిటిసిలకు రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రెయినేజీ కాలువలు లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాగెచెరువు సర్పంచి నరసింహులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా స్థానిక ఆదాయ వనరుల ద్వారా వచ్చే నిధులను, కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను సంక్షేమ పథకాలకు, అవసరాలకు దారి మళ్లించిందని కంబాలపల్లి సర్పంచి మంజు మండిపడ్డారు. గ్రామ వాలంటీర్లను, సచివాలయాలను గ్రామ పంచాయతీలో విలీనం చేసి, సర్పంచుల ఆధ్వర్యంలోనే అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని గొనిపేట సర్పంచి నాగరాజు డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మాధవనాయుడు, వెంకటరమణ, శ్రీరాములు, డివి ఆంజనేయులు, బాలాజీనాయక్ హనుమంతు, సానిపల్లి వెంకటేష్, మద్దిలేటి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి అవార్డు పొందడం అదృష్టం

సాయికౌస్తువ్ దాస్ గుప్తా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సాయి కౌస్తువ్ దాస్ గుప్త

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈనెల 4వ తేదీన జరిగిన ప్రతిష్టాత్మక వేడుకల్లో దివ్యాంగజన్ 2023 సాధికారత కోసం జాతీయ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా పొందడం అదృష్టంగా భావిస్తానని పుట్టపర్తికి చెందిన సాయి కౌస్తువ్ దాస్ గుప్తా అన్నారు. అవార్డు తీసుకున్న అనంతరం పుట్టపర్తికి వచ్చిన గుప్తా తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ భారతదేశపు వీల్ చైర్ వారియర్ యాక్సెసిబిలిటీ, ఇన్ క్లూజన్ రంగంలో అసాధారణమైన సహకారానికి గుర్తింపు పొందిన తాను గ్లోబల్ టెడ్ ఎక్స్ మోటివేషనల్ స్పీకర్‌గా పేరు సంపాదించానని అన్నారు. 90శాతం లోకోమోటర్ వైకల్యం ఉన్న తాను సత్య సాయి బాబా ఆశీస్సులతో దివ్యాంగజన్ విభాగంలో వ్యక్తిగత నైపుణ్యానికి జాతీయ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గిన్నిస్, లిమ్కా వరల్డ్ రికార్డు కలిగిఉన్న తాను ఇప్పటి వరకు వివిధ వేదికలపై 500 పైన అవార్డులను అందుకున్నానని చెప్పారు. అదేవిధంగా పుట్టపర్తి నుంచి ఢిల్లీకి వెళ్లడానికి విమానంలో తనకు అనుగుణమైన సౌకర్యాలు లేనందువల్ల తన సొంత వాహనంలోనే ఢిల్లీ వెళ్లి వచ్చానని చెప్పారు. చిన్న చిన్న ఇబ్బందులను సైతం ధైర్యంగా ఎదుర్కొని దాదాపు 8 రోజులు ప్రయాణం చేశానని తెలిపారు. పూర్తి అంగవైకల్యం ఉన్న తనలాంటి వాళ్లు సమాజంలో జీవిస్తున్నప్పుడు సామాన్య ప్రజలు జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని సంతోషంగా నవ్వుతూ జీవించాలని కోరారు. శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులతో రాబోయే రోజుల్లో కూడా పద్మశ్రీ అవార్డును పొందాలని ఉందని దాస్ గుప్తా ఆకాంక్షించారు.

దాతలు ముందుకు రావాలి...

ప్రజాశక్తి-హిందూపురం



ఫోటో:4. దాతలతో జిల్లా అసుపత్రి వైద్యుల బృందం

జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి దాతలు ముందుకు రావాలని జిల్లా అసుపత్రి మెడికల్ సుపరింటెండెంట్ రోహిల్ కుమార్ అన్నారు. జిల్లా అసుపత్రికి హుండాయ్ మోబీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సోషియల్ కాంట్రీబ్యూషన్ కింద ఎలక్ట్రిక్ బోన్ డ్రిల్లింగ్ మిషన్‌ను శుక్రవారం అందించింది. ఈ సందర్భంగా అసుపత్రిలోని సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ సుపరింటెండెంట్ రోహిల్ కుమార్‌కు హుండాయ్ మోబీస్ ఎండీ కో క్యూంగ్ సీయోక్, హెచ్ ఆర్ జి ఎ కో ఆర్డినేటర్ జీఓంగ్ హేచియాంగ్ లీ, హుహ్ మిన్ ఓలు డ్రిల్లింగ్ మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ రుక్మిణమ్మ, ఆర్థో డాక్టర్ డేవిడ్ రాజు, వైద్యులు వెంకటరమణ నాయక్, అన్నపూర్ణ, అయిషా, మంజునాథ్, చక్రధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణలో శానిటేషన్ సెక్రేటరీలు, మేస్త్రీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం తెల్లవారు జామున పురపాలక సంఘంలోని 1, 2, 3వ డివిజన్‌లలో పారిశుధ్య కార్మికుల హాజరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేస్త్రీలు, శానిటేషన్ సెక్రేటరీలు వారి వార్డుల పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోజుకు 3 ట్రిప్పులు ట్రాక్టర్ల ద్వారా కంపోస్టు యార్డుకు చెత్తను తరలించే విధంగా చూడాలన్నారు. శానిటేషన్ సెక్రేటరీలు, మేస్త్రీలు వార్డుల్లో రోజులో ఉదయం 50, సాయంత్రం 50 మొత్తం 100 ఇళ్లను సందర్శించి చెత్త సేకరణ, స్వచ్ ఆంధ్రపై అవగాహన కల్పించాలన్నారు. క్లాప్ ఆటోలను పట్టణంలో తిరగడం లేదని దీని కోసం పురపాలక శాఖ తరపున మరో నాలుగు అదనంగా ట్రాక్టర్లను అద్దెకు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




హాజరు పట్టికను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రమోద్ కుమార్

పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తం



రొద్దం : మండల పరిధిలోని దొడఘట్ట పంచాయతీ ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ కాలువలు పూడిపోయి ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు.

నంబులపూలకుంట : స్థానిక పెడబల్లి రోడ్డులో జనావాసాల మధ్య ఏడాదిగా ఇదీ పరిస్థితి. మురికి నీరు, చెత్తచెదారం నిల్వ ఉండడంతో ఈ మార్గంలో ప్రజలు ముక్కు మూసుకొని ఆ కంపు వాసన తట్టుకోలేకపోతున్నారు.



టిడిపి, జనసేన పార్టీలను ఆశీర్వదించండి

ప్రజాశక్తి-మడకశిర

ఎపి సస్యశ్యామలం కావాలంటే టిడిపి, జనసేన పార్టీలను ఆశీర్వదించాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇరు పార్టీల నాయకులు మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సూపర్ 6 పథకాలు, మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళీబాబు, టిడిపి నాయకులు శివప్ప, ఐటిగి రంగప్ప, ఆంజనేయులు, తిరుమలేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పంటనమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-బుక్కపట్నం

రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని జిల్లా అగ్రి అడ్వైజరీ చైర్మన్ రమణారెడ్డి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుక్కపట్నం కరువు మండలాల జాబితాలో ఉందని, కావున ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను తప్పక నమోదు చేయించుకోవాలన్నారు. వేరుశనగ, కంది, రాగి, మొక్కజొన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం అధికారులకు జాబితా సమర్పించామని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ సతీష్‌బాబు, మండల అగ్రి అడ్వైజరీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎఇఒ సుధ, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఊరేగింపు

ప్రజాశక్తి-బత్తలపల్లి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఎస్సీ జన సంఘం, మాదిగ దండోరా ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీ నుంచి పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఎస్సీ కాలనీలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాల్యవంతం రాంప్రసాద్, పెద్ద నరసింహులు, దండోరా లక్ష్మన్న, డ్రైవర్ రామాంజి, జాముకాయల ఆదినారాయణ, చాకలి నాగేంద్ర, జయరాములు, ఆక్కిం బాబు, బత్తలపల్లి, గంటాపురం తప్పెట్ల బృందం పాల్గొన్నారు.

క్రీడాకారులకు కిట్లు పంపిణీ

గాండ్లపెంట : 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాకారులకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జగన్మోహన్ కిట్లు పంపిణీ చేశారు. ఎంపిడిఒ కె.రామానాయక్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి 7 సచివాలయాల పరిధిలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. 1,741 మంది యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో సంబంధించిన 21 కిట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి సునీత, సీనియర్ అసిస్టెంట్ అమీర్‌బాషా, జూనియర్ అసిస్టెంట్ రమేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు టి.ఓబుళమ్మ, సయ్యద్‌బాషా, శివశంకర్, రఫీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

తలుపుల : స్థానిక కుమ్మరపేట అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అలివేలమ్మ సందర్శించి సరుకుల నాణ్యత, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందజేస్తున్న పాలు, గుడ్లు పౌష్టికాహారం, సరుకులను సకాలంలో అందజేయాలని ఆదేశించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఓబుళదేవరచెరువు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండకమర్ల గ్రామంలో శుక్రవారం పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లితో పాటు బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆమె వెంట కార్యకర్తలు భారతి, రత్నమ్మ, సహాయకురాలు సులోచన, ఉన్నారు.

టిడిపి నాయకుల పరామర్శ

ధర్మవరం టౌన్ : వైసిపి నాయకుల బెదిరింపులకు మనస్తాపం చెంది ఓ ముస్లిం మైనార్టీ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న టిడిపి పార్లమెంటు మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాగూర్ హుస్సేన్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు అత్తర్‌రహంతుల్లా, రాళ్లపల్లి షరీఫ్, నాయకులు ఫణికుమార్, పరిశే సుధాకర్, సమీర్, ఫరూక్, మాబు, అంబటి సనత్ కుమార్, శీన, జయలక్ష్మి, మహమ్మద్‌రఫీ, కుళ్లాయప్ప ఆసుపత్రికి వెళ్లి ఆతడిని పరామర్శించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ధర్మవరం క్రీడాకారుల సత్తా

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

చిత్తూరు నగరంలో ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకూ జరిగిన అండర్-16 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ధర్మవరం క్రీడాకారులు సత్తా చాటారని ధర్మవరం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో ధర్మవరం క్రీడాకారుల బాలికల జట్టు రన్నర్‌గా, బాలుర జట్టు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వారిని శుక్రవారం పట్టణంలోని బాస్కెట్‌బాల్ క్రీడామైదానంలో వన్ నీవ సుబ్రమణ్యం, అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, సెక్రటరీ వాయల్లాల హిదయతుల్లా, కోచ్ సంజయ్ అభినందించారు.



ప్రతిభా విద్యార్థులతో ప్రతినిధులు

అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు సిఎం జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు సిఎం జగన్ అని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని బూదిలి గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల భవనాలను శుక్రవారం ముఖ్యఅతిథి ఎమ్మెల్యే శంకరనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని నాలుగన్నరేళ్లలో చేసి చూపించామని తెలిపారు. టిడిపి పాలనలో ఏమీ చేయని చంద్రబాబు, లోకేష్ ఇప్పుడు మోసపూరిత మాటలు చెబుతున్నారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడు తూ బూదిలి వద్ద చిత్రావతి బ్రిడ్జి ధ్వంసం కావడంతో ఎమ్మెల్యే శంకరనారాయణ రూ. 8 కోట్లకు పైగా మంజూరు చేయించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపిపి ప్రమీల, జడ్పిటిసి పాలే జయరాంనాయక్, సర్పంచి రామాంజనేయులు, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, సర్పంచులు అశ్వర్థరెడ్డి, సరోజనాగేనాయక్, ఉపసర్పంచి రాజారెడ్డి, నాయకులు సమరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, శివమణిరెడ్డి, అంగడి నారాయణరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

కులాల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే

పరిటాల సునీత ఆరోపణ

ప్రజాశక్తి-కనగానపల్లి

వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కులాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమెస కనగానపల్లిలో పర్యటించగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వైసిపి నాయకులు ఓటమి భయంతో గ్రామాల్లో కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. మార్ఫింగ్ ఫొటోల ద్వారా ఒక వర్గానికి చెందిన వ్యక్తిని దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు, విషం చిమ్మే చర్యలు మానుకోవాలని హితవు పలికారు.

నేడు బైరాపురంలో 'గడప గడపకూ'

కొత్తచెరువు : మండల పరిధిలోనే బైరాపురం, సాయినగర్, ఓబుళదేవరపల్లి, గౌనుకుంటపల్లి గ్రామాల్లో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి హాజరవుతారని, ఎంపిపి జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

టిడిపి బూత్ ఇన్‌ఛార్జికి సన్మానం

మడకశిర : 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని వంద శాతం పూర్తిచేసిన బూత్ ఇన్‌ఛార్జిని శుక్రవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెలవాయి పంచాయతీ పాపసానిపల్లి బూత్ ఇన్‌ఛార్జి భాస్కర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నారాయణగౌడ్, మంజునాథ్, నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

వాల్మీకి, బోయలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని వాల్మీకి, బోయ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక శిల్పారామంలో శుక్రవారం ఆయా వర్గాల నాయకులు సమావేశమై రాజకీయ ప్రాధాన్యతపై చర్చించారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించాలని తీర్మానించారు. నాయకులు మాట్లాడుతూ హిందూపురం పార్లమెంటు పరిధిలో బోయలు 2.38 లక్షల ఓటర్లు ఉన్నారన్నారు. ఆవిర్భావం నుంచి వాల్మీకి, బోయల్లో మెజారిటీ ఓటర్లు టిడిపికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఎంపి, ఒక ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని చంద్రబాబును కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి వాల్మీకి బోయ సాధికారిక జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు అడ్వకేట్ కష్ణమూర్తి, బోడి రమణ, దూపంపల్లి కేశప్ప, మనోహర్, బండ్లపల్లి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బస్సుయాత్ర ఫ్లాప్ : టిడిపి

ప్రజాశక్తి-మడకశిర



విలేకరులతో మాట్లాడుతున్న గుండుమల

పట్టణంలో వైసిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర, బహిరంగ సభ జనం లేక వెలవెలబోయిందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఎద్దేవా చేశారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం ఆవరణలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభ మధ్యాహ్నం ప్రారంభం కాగా జనం వేచి ఉండలేక కొందరు, మంత్రి, ప్రజాప్రతినిధులు ప్రసంగిస్తుండగా చాలామంది బయటికి వెళ్లిపోయారన్నారు. ఆ యాత్ర వల్ల ప్రజలకు ఏం ఉపయోగం లేదన్నారు. సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బిఎస్ గురుమూర్తి, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, గణేష్, కుమారస్వామి, మద్దనకుంటప్ప నాయి బ్రాహ్మణ, సాధికారిక కన్వీనర్ రామాంజనేయులు, మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-కదిరి టౌన్

విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులు-చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కదిరి ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ సూచించారు. పట్టణంలోని బ్లూ మూన్ కళాశాలలో శుక్రవారం సత్యసాయి కన్స్యూమర్ అవేర్‌నెస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ వస్తువుల నాణ్యత, ఇతర వివరాలు తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందన్నారు. విద్యార్థులు గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాల న్నారు. సమాజంలో వినియోగదారులు మోసపోకుండా చైతన్యపరచాలన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ కొనుగోలు వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని, మోసం జరిగితే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు న్నారు. అనంతరం వినియోగదారుల హక్కులు- చట్టాలు, బాధ్యతల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సభ్యులు సురేష్‌కుమార్, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ధర్మవరంటౌన్

పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ధర్మవరం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవాధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి, అధ్యక్షులుగా జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శిగా మురళీ గౌడ్, కోశాధికారిగా పతకమూరి నాగభూషణం, ఉపాధ్యక్షులుగా పిఎం.ప్రసాద్, పామాల నాగేంద్ర, రాంప్రసాద్, సంద్రా రమేష్, గజ్జల రాజా, సహాయ కార్యదర్శులుగా టి.రమేష్, మహేశ్వర్ రెడ్డి, మజ్జిగ భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, భానుప్రసాద్(స్వామి), గంటపార నాగరాజు, ఖాదర్‌బాషా, కార్యవర్గ సభ్యులుగా జయరామిరెడ్డి, శ్రావణ్ కుమార్, గ్రందే శ్రీనివాసులు, శివానాయక్, జ్వాలాప్రసాద్‌రెడ్డి, గోల్డ్ ప్రసాద్, గణేష్, ఆర్.రమణ, ఆర్.రామకృష్ణ, సుంకర మహేష్, లీగల్ అడ్వైజర్‌గా భాస్కర్‌గౌడ్, గౌరవ సలహాదారులుగా బావిశెట్టి, జివి.నారాయణ, దేగల రవిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జానపాటి మోహన్‌ను పలువురు అభినందించారు.



ధర్మవరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు

'జిల్లేడుబండ' బాధితులకు న్యాయం చేస్తాం



గ్రామంలో పర్యటిస్తున్న పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-ముదిగుబ్బ

టిడిపి అధికారంలోకి వస్తే జిల్లేడుబండ ప్రాజెక్టు బాధిత రైతులకు న్యాయం చేస్తామని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ భరోసా ఇచ్చారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా పరిటాల శ్రీరామ్ శుక్రవారం మండల పరిధిలోని మంగళమడక, పొడరాళ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. ముందుగా ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు శ్రీరామ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లేడుబండ ప్రాజెక్టు విషయంలో అధికార పార్టీ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల అభిప్రాయాలు సేకరించకుండా వారి భూములు లాగేసుకుని ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం ఏముందన్నారు. భూమి కోల్పోయిన ప్రతి రైతుకూ ఆమోదయోగ్యమైన పరిహారం వచ్చేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జయప్ప, రమేష్‌బాబు, ప్రభాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు

గ్రామపంచాయతీలకు సర్పంచులే మూలస్తంభాలు



సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

ప్రజాశక్తి-మడకశిర

గ్రామపంచాయతీలకు సర్పంచులే మూలస్తంభం అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. సర్పంచుల డిమాండ్లపై శుక్రవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నియోజకవర్గ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తిప్పేస్వామితో పాటు ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ మెంబర్ ఇస్మాయిల్, ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భూషణ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేసిందన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు నాగరాజు, నరేంద్ర, నరసింహమూర్తి, నారాయణప్ప, చంద్రప్ప, లింగరాజు, ధనుంజయ, రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి గురుమూర్తి, మండల కన్వీనర్లు మదనకుంటప్ప, కుమార్‌స్వామి, మనోహర్, లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, గణేష్, నాయకులు శివరుద్రప్ప, నరసింహమూర్తి, నాయకులు దుర్గేష్, రామిరెడ్డి, నరసింహప్ప, పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం

కదిరి అర్బన్ : వైసిపి పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిద్దామని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్ధారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం చేపట్టిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

హిందూపురం : రాష్ట్రంలోని పేద ప్రజల బాగు కోసం మళ్లీ జగనన్నే రావాలని హిందూపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దీపిక అన్నారు. శుక్రవారం పట్టణంలోని 14వ వార్డు టీచర్స్ కాలనీలోనిహౌసింగ్ బోర్డు, సుగూరు ప్రాంతాలకు సంబంధించి సచివాలయ పరిధిలో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మేన్ బలరామిరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి, సంక్షేమ పథకాలు లబ్ది బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, పట్టణ ఎ బ్లాక్ కన్వీనర్ సిపిసి సాదిక్, జెకెఎస్ కన్వీనర్ శివశంకర్ రెడ్డి, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు లక్ష్మీమహేష్ గౌడ్, మణి, నాగేంద్ర బాబు, చంద్రశేఖర్ రెడ్డి, గిరి, రోషన్ ఆలీ, నాగేంద్రమ్మ, జయప్ప, జెసిఎస్ కన్వీనర్ నౌషద్, వార్డ్ ఇన్‌ఛార్జులు కవిత, డిష్ చాంద్, వైసిపి నాయకులు తిమ్మారెడ్డి, పుల్లారెడ్డి, సహేరా బాను, హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బయన్న, హౌసింగ్ బోర్డ్ కమిటీ సభ్యులు హనుమంత రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, వీరేష్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని తప్పెటవారిపల్లి గ్రామ సచివాలయంలో 'వై ఎపి నీడ్ 'జగన్' కార్యక్రమం నిర్వహించారు. జడ్పిటిసి తిరుమల సేవే నాయక్ మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సివి.నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక

నేరాలు ఘోరాలు

నిందితుల అరెస్టు

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం వైసిపి నాయకుడు చౌళూరు రామకృష్ణా రెడ్డి హత్య కేసులో నిందితుగా ఉండి, బెయిల్‌పై వచ్చిన మరో ఇద్దరిని శుక్రవారం అదపులోకి తీసుకున్నట్లు రూరల్ సిఐ శ్రీనివాసులు తెలిపారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న మంజూనాథ్ తన ఫేస్ బుక్ అకౌంట్ ద్వారా రామకృష్ణారెడ్డి సోదరి మధుమతి రెడ్డిని బెదరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందడంతో రెండు రోజుల క్రితం మంజూనాథ్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆసమయంలో మంజునాథ్‌ను విచారించామన్నారు. విచారణ ఆధారంగా మురళి, గోపికృష్ణను అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచామన్నారు. విచారించిన న్యాయమూర్తి వారికి ఈ నెల 22 వరకు రిమాండ్ విధించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

నల్లచెరువు : మండల పరిధిలోని కబ్బాయి సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం లారీ కారును ఢీ కొనడంతో కారులో ఉన్న ఆనంద్(25) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులకు సంఘటనా స్థలానికి చేరుకొని కారులో ఇరుక్కున్న మృతదేహాన్ని జెసిబి సాయంతో బయటికి తీసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆనంద్ తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో ఉన్న బేకరీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న, తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం

చిలమత్తూరు : మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద గురువారం రాత్రి చేపట్టిన తనిఖీల్లో భారీగా కర్నాటక మద్యం పట్టుబడినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. బెంగళూరు నుంచి అనంతపురం వైపు 44వ జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ కారును మొరంపల్లి క్రాస్ సెబ్ పోలీస్ స్టేషన్ వద్ద ఆపి తనిఖీ చేయగా పెద్దమొత్తంలో మద్యం ప్యాకెట్లు పట్టుబడ్డాయన్నారు. మద్యాన్ని, కారుని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. తనిఖీల్లో పోలీసులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

బత్తలపల్లి : తాడిమర్రి మండల పరిధిలోని ఏకపాదంపల్లి గ్రామంలో శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వాహన తనిఖీల్లో భాగంగా బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 50 సంచుల (2500 కిలోల) బియ్యం పట్టుబడ్డాయని తెలిపారు. అలాగే బొలెరో వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

లేపాక్షి : మండల పరిధిలోని సిరివరం పంచాయతీ గోపిందేవరపల్లి గ్రామ శివారులో శుక్రవారం స్థానికులు గుర్తు తెలియని పురుషుడి మృతదేహాన్ని గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అతడి వయస్సు 40 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండవచ్చని, ముస్లిం వ్యక్తి గా అంచనా వేశారు. మృతదేమాన్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. సంబంధీకులు, సమాచారం తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

కదిరి టౌన్ : రూరల్ మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ సున్నపుగుట్ట తండాకు చెందిన దేవీబాయ్ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకొన్న వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేలు అందజేశారు. కార్యక్రమంలో బత్తల వెంకటరమణ పాల్గొన్నారు.

కొత్తచెరువు : స్థానిక పుట్టపర్తి రోడ్డులో నివాసం ఉంటున్న బోయ నిర్మల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకొన్న జిల్లా వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బండ్లపల్లి రాజు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 7 వేలు అందజేశారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన వాటిపై అధికారులతో మాట్లాడి త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకులు శ్రీరాములు, చంద్ర, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

బోగస్‌ఓట్లపై టిడిపి ఫిర్యాదు

ధర్మవరం టౌన్ : నియోజకవర్గంలో బోగస్ ఓట్లను తక్షణమే తొలగించాలని కోరుతూ శుక్రవారం టిడిపి నాయకులు ఆర్డీఓ, నియోజకవర్గ ఇఆర్ఓ రమేష్‌రెడ్డికి వినతపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ డబుల్ ఓట్లు, శాశ్వత నివాసం లేని వారివి, మరణించిన వారి, వివాహమై స్థానికంగా లేని వారి ఓట్ల వివరాలను నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, గత ఇఆర్ఒకు అందజేసినా ఫలితం లేదన్నారు. స్పందించిన ఇఆర్ఒ జనవరి 5వ తేదీ తప్పులు లేని తుది ఓటరు జాబితాను రాజకీయ పార్టీలకు ఇస్తామని తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో నాయకులు ఫణికుమార్ పరిశే సుధాకర్, నాగూర్‌హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, పురుషోత్తంగౌడ్, కేశగాళ్లశీన, మాబు ఉన్నారు.

పథకాల అమలుపై అవగాహన అవసరం

ఓబుళదేవరచెరువు : ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అవగాహన అవసరమని డిఎల్‌డిఒ శివారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి పథకాల అమలుపై అవగాహన కల్పించారు. డిఎల్‌డిఒ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్ర', డిజిటల్ అక్నాలెడ్జ్‌మెంట్లు, పిఎం విశ్వకర్మ రిజిస్ట్రేషన్లు, స్కూల్ విజిట్స్, అంగన్వాడీ విజిట్స్, ఈ సర్వీసెస్‌పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ధర్మవరం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్టు సభ్యులు పద్మశ్రీయాదవ్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా తమ వంతు సహకారం అందించే భాగంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టు సభ్యులు, మిత్రులు పాల్గొన్నట్లు తెలిపారు.

తాలూకా ఉద్యోగుల సంఘం ఏర్పాటు

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని శుక్రవారం జిల్లా అధ్యక్షులు విబి.భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి సమక్షంలో విమానాశ్రయం సమీపంలోని జిల్లా సంఘం కార్యాలయంలో తాలూకా నూతన సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. పుట్టపర్తిలో పని చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు సభ్యత్వం పొంది ఎన్నిక ప్రక్రియ లో పాల్గొని నామినేషన్ల పత్రాలు అందజేశారు. మొత్తం 19మందితో పుట్టపర్తి తాలూకా సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా లక్ష్మీనారాయణరెడ్డి, సహాధ్యక్షులుగా ఎపిఆర్ఒ వై.ఫకృద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బివి.రమణ, ట్రెజరర్‌గా నిరంజన్‌రెడ్డి ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి నూతన కార్యవర్గం సభ్యులకు ఎన్నికైన పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించే దిశగా పనిచేస్తామని, ఉద్యోగుల సంక్షేమం, సంఘం అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

కొండపై ఆలయ నిర్మాణ స్థల పరిశీలన

పెనుకొండ : కొండపై నిర్మించతలపెట్టిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఇస్కాన్ జాతీయ అధ్యక్షులు మధుపండిట్ దాస్ తెలిపారు. కొండపై ఆలయ నిర్మాణం కోసం అటవీశాఖ కేటాయించిన 4.88 హెక్టర్ల భూమిని శుక్రవారం ఆయన పరిశీలించారు. గర్భగుడి నిర్మించే ప్రదేశాన్ని దేశంలో గుర్తింపు పొందిన ఆర్కిటెక్ట్‌ల బృందం పరిశీలించింది. వారి వెంట ఘనగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ డెవలప్మెంట్ ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది జె.ప్రతాపరెడ్డి ఉన్నారు.

జనసేన బలోపేతమే లక్ష్యం

ఓబుళదేవరచెరువు : జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్ తెలిపారు. ఓబుళదేవరచెరువులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తలు, ప్రజలకు నిత్యం జనసేన పార్టీ సేవలు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ఒడిసి, అమడగూరు మండలాల్లో ఈ నెల 10వ తేదీ పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, 14 నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.